JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । శుక్రవారం 06-03-2026
Medchal - Malkajgiri । Friday 06-03-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 279
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 279 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call
jayabheripaper@gma

## యుద్ధాలు సమస్యలు పరిష్కారం ఇవ్వవు

- పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ
- ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' ఒప్పందంపై సంతకాలు



జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 5 :

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు ...మిగతాది 2 లో



## గోదావరి పుష్కరాలపై కేబినెట్ సబ్ కమిటీ

- 2027 జులై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం
- 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు
- బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం

జయభేరి, హైదరాబాద్,మార్చి 5 :

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య ...మిగతాది 2 లో



2 లో

## టీమిండియాదే విజయం

- కివీస్‌తో ఫైనల్ పోరుకు రెడీ
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్
- టీ20 ప్రపంచ కప్‌లో భారత్ తన రెండవ అత్యధిక స్కోరు

- జయభేరి, ముంబై :

టీ20 ప్రపంచ కప్‌లో భారత్ నాలుగోసారి ఫైనల్‌కు చేరుకుంది. గురువారం జరిగిన రెండో సెమీఫైనల్‌లో ఆ జట్టు ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించింది. భారత జట్టు 2007, 2014, 2024లలో కూడా ఫైనల్‌కు చేరుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ బౌలింగ్ ఎంచుకుంది. టీమిండియా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. 254 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 246 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# దోచుకోవడానికే మూసీ పునరుద్ధరణ పనులు




- కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారు
- రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా
- రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని కేటీఆర్ సవాల్

జయభేరి, హైదరాబాద్, మార్చ్ 5 :

మూసీ పేరుతో దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారు పల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం ...మిగతాది 2 లో

## సుఖోయ్ యుద్ధ విమానం అదృశ్యం

- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్
- భారత వైమానిక దళం సుఖోయ్ 30 విమానం తప్పిపోయినట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ xలో పోస్ట్



జయభేరి, అస్సాం :

అస్సాంలో సుఖోయ్ 30 యుద్ధ విమానం గల్లంతు కావడం సంచలనం రేపింది. రాడార్ కాంటాక్ట్ నుంచి ఫైటర్ జెట్ మిస్సింగ్ అయ్యింది. యుద్ధ విమానం కోసం గాలింపు చర్యలు చేపట్టింది ఎయిర్‌ఫోర్స్. అస్సాంలోని పలు ప్రాంతాల్లో ఎయిర్‌ఫోర్స్ బలగాలు గాలింపు చర్యలు చర్యలు చేపట్టాయి. భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ యుద్ధ విమానం అదృశ్యమైంది. అస్సాంలోని జోర్హాట్ నుండి సు30 జెట్ బయలుదేరి, ...మిగతాది 2 లో

## జై ఆంధ్ర అంటున్న కవిత

- సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి
- తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం
- ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అని రాజకీయ వర్గాల్లో చర్చ



జయభేరి, తిరుమల, మార్చి 5 :

తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబో ...మిగతాది 2 లో

## ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్

- తర్వలోనే 3,371 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్!

జయభేరి, అమరావతి:

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను రాబోయే మూడు నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల సంఖ్య, ఆయా ఖాళీలను ఎప్పటిలోగా పూర్తిచేస్తారని శాసనమండలిలో సభ్యుడు బొర్రా గోపి మూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో 3,371 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించి 3 నెలల్లో అవసరమున్న ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటాం. ఖాళీల భర్తీకి 2018, 2023లో నోటిఫికేషన్ ఇచ్చారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ పాటించక పోవడంతో 2023 నోటిఫికేషన్ ను కోర్టు తప్పుబట్టింది. దీంతో సదరు ప్రక్రియ నిలిచిపోయింది.



2 లో

## సోషల్ మీడియాలో 'అడల్ట్' సెగ..

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## టీమిండియాదే విజయం

జాకబ్ బెథెల్ 48 బంతుల్లో 105 పరుగులు చేశాడు, కానీ అతని జట్టు ఫైనల్‌కు చేరుకోవడానికి సహాయం చేయలేకపోయాడు. సంజు శాంసన్ హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో భారత జట్టు 253/7 భారత జట్టు తరపున సంజు శాంసన్ 89 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. శివమ్ దూబే 43 పరుగులు చేశాడు. ఇషాన్ కిషన్ 39, హార్దిక్ పాండ్యా 27, తిలక్ వర్మ 21 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ జట్టు తరపున విల్ జాక్స్ మరియు ఆదిల్ రషీద్ 22 వికెట్లు పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ తీసుకున్నారు. 2 బ్యాట్స్‌మెన్ రనౌట్ అయ్యారు.

టీ20 ప్రపంచ కప్‌లో భారత్ తన రెండవ అత్యధిక స్కోరు..

టీ20 ప్రపంచ కప్‌లో భారత్ తన రెండవ అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఈ ప్రపంచ కప్‌లో జింబాబ్వేతో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో టీమ్ ఇండియా సాధించిన 256 పరుగులే గతంలో అత్యధిక స్కోరుగా నిలిచింది. ఈ మొత్తం టీ20 ప్రపంచ కప్‌లో నాల్గవ అత్యధిక స్కోరు. 2007లో కెన్యాపై 260 పరుగులు చేసిన శ్రీలంక టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక స్కోరు సాధించిన రికార్డును కలిగి ఉంది.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్..

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన టీం ఇండియా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది. సంజు శాంసన్ 89 పరుగులు చేయగా, శివమ్ దూబే 43 పరుగులు చేశాడు. ఇషాన్ కిషన్ 39, హార్దిక్ పాండ్యా 27, తిలక్ వర్మ 21 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ తరపున విల్ జాక్స్, ఆదిల్ రషీద్ 22 వికెట్లు పడగొట్టారు. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్ తీసుకున్నారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్ రనౌట్ అయ్యారు.

ఇరుజట్ల ప్లేయింగ్ 11: భారత్ (ప్లేయింగ్ XI): అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(కీపర్), ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చకరవర్తి, జస్ప్రీత్ బుమ్రా. ఇంగ్లాండ్ (ప్లేయింగ్ XI): ఫిలిప్ సాల్ట్, జోస్ బట్లర్(కీపర్), హ్యారీ బ్రూక్(కెప్టెన్), జాకబ్ బెథెల్, టామ్ బాంటన్, సామ్ కుర్రాన్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, లియామ్ డాసన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్.

## గోదావరి పుష్కరాల కోసం కమిటీ

కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## జై ఆంధ్ర అంటున్న కవిత

తున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు. రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు. మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీ సెటిలర్ల ఓట్లు ఏ ఎన్నికల్లోనైనా కీలకంగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో, వారిని ఆకట్టుకోవడానికి కవిత ఈ నినాదాన్ని వాడుకున్నారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళుతున్నారు. రేపు ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ పర్యటన ముగిసిన వెంటనే తన కొత్తపార్టీ పేరు, విధివిధానాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.


## దోచుకోవడానికే మూసీ పునరుద్ధరణ

కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు.

## ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్

ఇప్పటికే మేం ఏఏజీతో మూడుసార్లు సమావేశం కావడం జరిగింది. పూర్తిస్థాయిలో చర్చించాం. నూతన నోటిఫికేషన్ ఇవ్వాలని మేం నిర్ణయం తీసుకున్నాం. యుద్ధప్రాతిపదికన పెండింగ్ పోస్టులను వచ్చే మూడు నెలల్లో భర్తీ చేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రాజకీయ కోణంలో కొన్ని అపాయింట్ మెంట్లు జరిగాయని. దీనివల్ల యూనివర్సిటీల్లో ఎంతమంది సిబ్బంది అవసరం, ఎవరు ఏ పనిచేస్తున్నారో మ్యాన్ పవర్ ఆడిట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆడిట్ పూర్తి అయిన తర్వాత స్పష్టత వస్తుందని.. కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజ్ విషయంలో లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. చరిత్రలో ఎక్కడా జరగని విధంగా 150 రోజుల్లో డీఎస్సీ పూర్తిచేసి 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని తెలిపారు. దానికి కారణం గత నోటిఫికేషన్లలో తప్పులు సరిదిద్దడమే అని పేర్కొన్నారు. దీని పరిష్కరించేందుకు కమిటీ వేసి కచ్చితంగా అమలుచేశామని.. ఇంకా మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో కూడా ప్రభుత్వం సుముఖంగా ఉందని.. వయస్సు విషయానికి వస్తే ఇప్పటికే జీవోఎం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. చర్చించి నిర్ణయం తీసుకుంటామని.. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం ఉందని తెలిపారు. ఉన్నత విద్యలో పలు సంస్కరణలు తీసుకువచ్చి కమిషనరేట్లను కూడా బలోపేతం చేస్తామన్నారు. అన్ని సమస్యలపై తాను వ్యక్తిగతంగా సమీక్షిస్తున్నానన్నారు. నియామకాలను చాలా సీరియస్ గా తీసుకుంటున్నామని.. తప్పనిసరిగా యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# సోషల్ మీడియాలో 'అడల్ట్' సెగ..



ప్రస్తుతం సోషల్ మీడియా ప్రపంచాన్ని ఒక కొత్త వైరస్ వణికిస్తోంది. అదే 'అడల్ట్ కంటెంట్'. ఒకప్పుడు సెన్సార్‌షిప్ ఉన్న సినిమాలకో లేదా ప్రత్యేక వెబ్‌సైట్లకో పరిమితమైన ఈ అశ్లీల కంటెంట్.. ఇప్పుడు మన అరచేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్ ద్వారా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఫీడ్‌లలో యథేచ్ఛగా దర్శనమిస్తోంది.సాధారణంగా సోషల్ మీడియా సంస్థలు అడల్ట్ కంటెంట్‌ను గుర్తించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అల్గారిథమ్‌లను వాడుతుంటాయి. అయితే.. కేటుగాళ్లు అంతకుమించి ఆలోచిస్తున్నారు. ఏఐ అల్గారిథమ్‌లను మోసం చేసేందుకు వీడియోలపై రకరకాల ఫిల్టర్లు వాడటం, అసభ్య పదజాలాన్ని డైరెక్ట్ గా వాడకుండా కోడ్ లాంగ్వేజ్‌ను ఉపయోగించడం చేస్తున్నారు. ఫలితంగా ఈ వీడియోలు ఫిల్టర్లకు చిక్కకుండా నెటిజన్ల ఫీడ్‌లోకి వచ్చేస్తున్నాయి. ఇది నేటి యువత ఆలోచనా ధోరణిని చెడు మార్గం వైపు మళ్లిస్తోందని సామాజిక విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో హీరోయిన్ల డీప్‌ఫేక్ వీడియోలు, ఇతర అసభ్యకర పోస్టుల విషయంలో 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వ్యవహరించిన తీరుపై భారత ప్రభుత్వం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐటీ నిబంధనల ప్రకారం కంటెంట్ నియంత్రణ చేయకపోతే.. ఆ సంస్థకు ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగిస్తామని, అవసరమైతే దేశంలో కార్యకలాపాలు నిలిపివేయాల్సి ఉంటుందని హెచ్చరించింది.

దీనిపై స్పందించిన ఎక్స్ యాజమాన్యం, ఈ ఏడాది జనవరిలో భారీ ప్రక్షాళన చేపట్టింది. అధికారిక లెక్కల ప్రకారం.. నిబంధనలు ఉల్లంఘించిన 600కు పైగా ఖాతాలను శాశ్వతంగా బ్లాక్ చేయడంతో పాటు, సుమారు 3500కు పైగా అడల్ట్ పోస్టులను తొలగించింది.ఎక్స్ ప్లాట్‌ఫారమ్ ఇటీవల తన పాలసీలో కీలక మార్పులు చేసింది. 'కన్సెన్సువల్ అడల్ట్ కంటెంట్' (పరస్పర అంగీకారంతో కూడిన అశ్లీల కంటెంట్) ను అధికారికంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. అడల్ట్ కంటెంట్ క్రియేటర్ల ద్వారా ప్లాట్‌ఫారమ్‌కు భారీగా యూజర్ ట్రాఫిక్ రావడంతో పాటు సబ్‌స్క్రిప్షన్ ఆదాయం లభిస్తోంది. అందుకే దీనిని పూర్తిగా నిషేధించడానికి ఎక్స్ సిద్ధంగా లేదనడంలో సందేహం లేదు. అయితే.. 18 ఏళ్ల లోపు యువతకు, తమ ప్రొఫైల్‌లో పుట్టిన తేదీ పేర్కొనని వారికి ఈ కంటెంట్ కనిపించకుండా 'ఏజ్ గేటింగ్' అనే సాంకేతికతను అమలు చేస్తోంది.ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి మెటా ప్లాట్‌ఫారమ్‌లు నిబంధనల విషయంలో ఎక్స్ కంటే కఠినంగా ఉన్నాయని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒక అసభ్యకర అకౌంట్‌ను బ్లాక్ చేస్తే, అదే పేరుతో లేదా వేరే ఐడీతో మరో పది అకౌంట్లు పుట్టుకొస్తున్నాయి. ఇది ఒక సవాలుగా మారింది. టెక్నాలజీ మారుతున్న కొద్దీ అశ్లీలత కొత్త రూపాలు సంతరించుకుంటోంది. కేవలం కంపెనీల సెన్సార్‌షిప్‌పైనే ఆధారపడకుండా, వినియోగదారులు కూడా అవగాహనతో ఉండాలి. అసభ్యకర కంటెంట్‌ను చూసిన వెంటనే రిపోర్ట్ చేయడం, సెట్టింగ్స్‌లో సెన్సిటివ్ కంటెంట్ కంట్రోల్ ఉపయోగించడం ద్వారా కొంతవరకు ఈ ముప్పును అరికట్టవచ్చు.

ప్రభుత్వం కూడా ఐటీ చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.సోషల్ మీడియా యాజమాన్యాలు అశ్లీల కంటెంట్‌ను అరికట్టడానికి కేవలం నిబంధనలు విధించడమే కాకుండా, టెక్నాలజీ, హ్యూమన్ వర్కర్ల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలి. మల్టీలేయర్డ్ AI అల్గారిథమ్స్ ద్వారా అప్‌లోడ్ అయ్యే ప్రతి వీడియోను స్కాన్ చేసి, అసభ్యకరంగా ఉంటే ఆటోమేటిక్‌గా రిజెక్ట్ చేయాలి. ముఖ్యంగా ఏఐని మోసం చేసేలా వాడే ఫిల్టర్లు, కోడ్ లాంగ్వేజ్‌లను గుర్తించేలా అల్గారిథమ్‌లను నిరంతరం అప్‌డేట్ చేయాలి. కేంద్రీకృత ఏజ్ వెరిఫికేషన్ వ్యవస్థను ప్రవేశపెట్టి, కేవలం ఆధార్ లేదా అధికారిక గుర్తింపు కార్డుల ద్వారా వయస్సు నిర్ధారణ అయిన వారికే సున్నితమైన కంటెంట్ కనిపించేలా చూడాలి. డీప్‌ఫేక్ కంటెంట్‌ను గుర్తించే వాటర్ మార్కింగ్ టెక్నాలజీని వాడాలి. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిని డివైస్ లెవల్ బ్యాన్ చేయడం ద్వారా కొత్త అకౌంట్లు తెరవకుండా అడ్డుకోవచ్చు. అలాగే.. యూజర్ల నుండి వచ్చే రిపోర్ట్‌లపై స్పందించడానికి హ్యూమన్ మోడరేషన్ టీమ్‌ను పెంచాలి. ఆదాయం కంటే సామాజిక బాధ్యతకే ప్రాధాన్యతనిస్తూ, అశ్లీల కంటెంట్ ద్వారా వచ్చే అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయాన్ని నియంత్రించినప్పుడే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

## యుద్ధాలు సమస్యలు పరిష్కారం ఇవ్వవు

జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు. ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియాయూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు, రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్‌టుస్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.


## సుఖోయ్ యుద్ధ విమానం అదృశ్యం

ఆపై కర్బీ అంగ్లాంగ్ జిల్లా మీదుగా రాడార్ నుండి అకస్మాత్తుగా కనిపించకుండాపోయింది. యుద్ధ విమానం రాడార్ సంబంధాన్ని కోల్పోయిందని గౌహతిలోని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రజా సంబంధాల అధికారి తెలిపారు. భారత వైమానిక దళం సుఖోయ్ 30 విమానం తప్పిపోయినట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ Xలో పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో "భారత వైమానిక దళానికి చెందిన Su30 MKI విమానం కనిపించకుండా పోయినట్లు సమాచారం. ఆ విమానం అస్సాంలోని జోర్హాట్ నుండి బయలుదేరింది. చివరిగా రాత్రి 7:42 గంటలకు సంప్రదించింది. మరింత సమాచారం కోసం సెర్చ్, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది" పేర్కొంది. రాఫెల్ తర్వాత, Su30MKI భారత వైమానిక దళంలో అత్యంత శక్తివంతమైన యుద్ధ విమానం. ఇది వైమానిక రక్షణ, బలమైన దాడి, సముద్ర కార్యకలాపాలలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం, భారత వైమానిక దళంలో Su30MKI ఏకైక యుద్ధ విమానం. సుఖోయ్30 MKI "సూపర్ సుఖోయ్" సూపర్30 కార్యక్రమం కింద ఆధునీకరించడం జరిగింది. 2040 నాటికి దాని పూర్తి కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. రూ. 63,000 కోట్ల ప్రాజెక్టులో 84 విమానాలను స్వదేశీ AESA రాడార్, కొత్త ఏవియానిక్స్, ఆధునిక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్‌లు, దీర్ఘశ్రేణి క్షిపణులు అంటే బ్రహ్మోస్ వంటివి వాటితో సన్నద్ధం చేయడం, వాటి జీవితకాలం 2530 సంవత్సరాలు పొడిగించడం జరుగుతుందని రక్షణ వర్గాలు తెలిపాయి. సుఖోయ్ Su30MKI యుద్ధ విమానాలను 2002లో భారత వైమానిక దళంలో చేర్చారు. భారతదేశం 1996లో సుఖోయ్ కోసం రష్యాతో ఒప్పందం కుదుర్చుకుంది. Su30 విమానాల మొదటి బ్యాచ్ 1997లో భారతదేశానికి డెలివరీ అయ్యింది. అయితే ఆధునీకరించిన Su30MKIలు 2002లో భారత వైమానిక దళంలో చేరాయి. ఈ యుద్ధ విమానాలను సుఖోయ్, హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL) సంయుక్తంగా ఉత్పత్తి చేస్తున్నాయి. ఉమ్మడి ఉత్పత్తి నుండి మొదటి Su30 నవంబర్ 2004లో వైమానిక దళంలో చేరింది. ప్రస్తుతం, Su30MKIలు భారత వైమానిక దళానికి వెన్నెముకగా నిలుస్తున్నాయి. వీటి సంఖ్య 200 కంటే ఎక్కువే..!

## అసోంలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

- **డబుల్ ఇంజన్ సర్కార్ తో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిపోయింది**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**జయభేరి, హైదరాబాద్ :**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిశారు. అభివృద్ధి, మౌలిక సదుపాయాల్లోనూ పురోగతి నరేంద్రమోదీ ప్రభుత్వ ప్రోత్సాహంవల్లే ఇదంతా సాధ్యమైందన్న అసోం అధికారులు. క్రైం రేట్ తగ్గడంతో పాటు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందని వెల్లడి గౌహతిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్. నేడు అసోంలోని దిమా హాసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించనున్న బండి సంజయ్. అస్సోం రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, ప్రాయోజిత సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు వేగవంతంగా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో గత ఐదేళ్లలో అస్సోంలో తీవ్రవాద ప్రాబల్యం పూర్తిగా తగ్గిందని, దాదాపు 10 వేల మంది ఉల్ఫా తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారని చెప్పారు. లొంగిపోయిన వారికి అందిస్తున్న సహాయ పునరావాస కారక్రమాలపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల వివరాలపైనా కేంద్ర మంత్రి ఆరా తీశారు. గత ఐదేళ్లలో ఒక్క చిన్న ఫిర్యాదు కూడా లేకుండా ఏకంగా 1 లక్షా 51 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ వెల్లడించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, ఇప్పటి వరకు దాదాపు రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం జరిగిందన్నారు. ఒక్క సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటుతోనే 27 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏటా వృద్ధి రేటు పెరుగుతోందని, అదే సమయంలో క్రైం రేటు తగ్గుతోందని, కేంద్రం నూతనంగా అమలు చేస్తున్న క్రిమినల్ చట్టాల అమలులతోనూ ముందంజలో ఉన్నట్లు వివరించారు. మైనింగ్ రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలో అసోం నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వ సిబ్బంది పనితీరులోనూ ఎంతో మార్పు వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలవల్లే అస్సోం రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన పురోగతి కన్పిస్తోందన్నారు.

ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు అస్సాం రాష్ట్ర రాజధానిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర అతిథి గ్రుహంలో సమీక్ష నిర్వహించారు రాష్ట్రంలోని దిమా హసావో జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తొలుత అసోంలో కేంద్ర నిధులతో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై రెండు గంటలకుపైగా సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అజయ్ తివారీ, డీజీపీ హర్మీత్ సింగ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందార్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులను ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కేటాయించడంతోపాటు ఆయా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండటంతో ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని తెలిపారు. ముఖ్యంగా హోం, ఆరోగ్యం, వ్యవసాయం, రోడ్లు మరియు తాగునీటి రంగాల్లో అస్సాం రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. విద్య, పోషణ అభియాన్ నిధులు, వృత్తి విద్యలో అసెస్‌మెంట్ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టిసారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం గౌహాతిలోని ప్రసిద్ధ శక్తి పీఠమైన కామాఖ్య దేవి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలోని కామాఖ్య అమ్మవారిని దర్శించుకుని ఆలయ పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. కాగా బండి సంజయ్ శుక్రవారం గౌహాతి నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి దిమా హసావో జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు తీరు తెన్నులను ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు.

# అభివృద్ధి పనుల్లో అధికార టీడీపీ పార్టీకి స్థానమేది



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో కూటమి ప్రభుత్వంలో టీడీపీ పార్టీకి సరి అయ్యిన గుర్తింపు ఇవ్వడంలేదు అని వెన్నలపాలెం టీడీపీ నాయుకులు గురువారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తమ అసహనాన్ని వ్యక్తం చేసారు.

ఇటీవల వెన్నలపాలెం గ్రామంలో ప్రభుత్వ అధికారులు కూటమి భాగస్వామ్య అధికార పార్టీ నాయకులను పక్కనబెట్టి ప్రతిపక్ష నాయకులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేయించడం గ్రామంలో కూటమి నాయుకలకి,అధికారుల మధ్య వివాదానికి తెరలేపింది.

ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనుల్లో కూటమి టీడీపీ నాయుకులను భాగస్వామ్యం చెయ్యాలని అధికారక అదేశాలు ఉన్న స్థానిక గ్రామ సర్పంచ్ అభివృద్ధి పనుల్లో అధికార టీడీపీ నాయకులకు కనీసం సమాచారం ఇవ్వకుండానే గ్రామంలో తమ పనులు వారు చేసుకొంటున్నారని దీన్ని అడ్డుకోవల్సిన అధికారులు సర్పంచ్‌కు వంతపాడుతుండటంతో స్థానిక టిడిపి నాయకులు అధికారులు పై భగ్గుమంటున్నారు.ఇటీవల పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు వెన్నలపాలెం గ్రామం సందర్శించిన సందర్భంలో బండారు గణేష్ అనే వ్యక్తి బిసి కాలనీ సిసి రహదారులు నిర్మించాలని కోరడంతో దీనిపై పంచాయతీరాజ్ డిఇఇ రమణ మూర్తి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని పిజిఆరఎస్ ద్వారా సమాచారమందించారని తెలిపారు.

ఈ నేపథ్యంలో స్థానిక సర్పంచ్ బుధవారం కూటమి నాయుకులతో రహదారులకు భూమిపూజ చేసినట్టు పత్రికా ప్రకటనలు విడుదల చేయడంపై వెన్నలపాలెం టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వంలో పరవాడ మండలంలో కానీ, వెన్నలపాలెం గ్రామంలో కానీ టీడీపీ నాయుకులకు,కార్యకర్తలకు సరి అయ్యిన గుర్తింపు ఇవ్వడం లేదని దీనిపై రాష్ట్ర, జిల్లా టీడీపీ అధిష్టానంకి ఫిర్యాదు చెయ్యడానికి సిద్దమవుతున్నట్టు వెన్నలపాలెం గ్రామ టీడీపీ నాయుకులు తెలియజేసారు.

# వైభవంగా అశ్వ వాహన సేవ

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లాలోని మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన దిగువకొండ వద్దనున్న కొలువుదీరిన శ్రీ అలివేలు మంగతాయారు అమ్మ వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి అశ్వ వాహన సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 1 నుండి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.కొండపైనున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరిగిన నెల రోజుల తర్వాత దిగువకొండ వద్ద కొలువుదీరిన శ్రీ అలివేలు మంగతాయారు అమ్మ వారి బ్రహ్మోత్సవాలను ప్రతి ఏడాది అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ఈ ఏడాది కూడా అమ్మవారి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అశ్వ వాహనంపై దేవస్థానం పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని రకరకాల పూలు, వివిధ ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీంతో అమ్మవారు అలంకరణలో భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈవో శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య లతోపాటు దేవాలయం పురోహితులు, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద వివిధ రకాల తిను బండారాలు, ఆట వస్తువుల దుకాణాలు వెలిశాయి.

# వైభవంగా పూర్ణాహుతి, వసంతోత్సవం

- సాంప్రదాయ రీతిలో అవబృత స్నానం, నాగ వెల్లి

**జయభేరి, దేవరకద్ర :**




మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ అలివేలు మంగతాయారు దేవస్థానంలో గురువారం అమ్మవారి పూర్ణాహుతి, అవభృతస్థానం, వసంతోత్సవం, నాగవెల్లి పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి రథోత్సవం జరిగిన మరుసటి రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే సాంప్రదాయ రీతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 1న అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభ మయ్యాయి. అందులో భాగంగానే ఉత్సవాలలోని ఈ పూజ కార్యక్రమాన్ని పురోహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన పెరుమాళ్లను ఊరేగింపుగా దేవస్థానం బావి వద్దకు తీసుకవచ్చి పుణ్య నాన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వసంతోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అవబృతస్థానంతోపాటు నాగవల్లి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ప్రధాన పూజలు రాజేష్, నరసింహయ్య, పర్యవేక్షకుడు నిత్యానంద చారిలతోపాటు దేవస్థానం పురోహితులు, సిబ్బంది పాలకమండలి సభ్యులు, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి

- ఎమ్మెల్యే సతీమణి కవితా మధుసూదన్ రెడ్డికి ఘనస్వాగతం
- భూత్పూర్, కౌకుంట్లలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మండలం కేంద్రంలో, కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సతీమణి కవితా మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల యజమానులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, సొంతింటి కలను నిజం చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తమ కుటుంబం తరపున ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి నూతన వస్త్రాలు అందజేశారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు వచ్చిన ఎమ్మెల్యే సతీమణికి గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గృహప్రవేశానికి హాజరైన చందూ గౌడ్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ లో గురువారం పద్మావతి కాలనీలోని గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు ఓంకార్ గౌడ్ నూతన గృహ ప్రవేశానికి దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు కోయిల్ సాగర్ చందు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు దేవరకద్ర కు ఎమ్మెల్యే జిఎంఆర్ రాక



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) వస్తున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 3 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిస్తారు. కావున ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలు హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

# వివాహ వేడుకకు హాజరైన ప్రదీప్ కుమార్ గౌడ్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో గురువారం జరిగిన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రామాపురం అక్కి రాజేష్ గౌడ్ వివాహానికి దేవరకద్ర నియోజకవర్గ సీనియర్ నాయకుడు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.



# పొన్నాల గ్రామంలో వార్డు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం

- మున్సిపల్ చైర్మన్ జాం రవి
- మూడు చింతల పల్లి మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ

**జయభేరి, శామీర్ పేట్, మర్చి 5:**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ జాం రవి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పొన్నాల గ్రామంలో 11వ వార్డు కౌన్సిలర్ రాజు, 9వ వార్డు కౌన్సిలర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లు తమ సొంత నిధులతో బోర్లు వేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జాం రవి మాట్లాడుతూ ముడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులను దశల వారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నూతనంగా బోర్లు వేయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్లు మాధవి భూమేష్ గౌడ్, జంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నీరజ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సతీష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష ప్యాడ్ల బహుకరణ



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 05:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులతో పాటు, రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు సాదుల్లా టీం ఆఫ్ సర్వీస్ ద్వారా పరీక్ష ప్యాడులను బహుకరించారు. ఈ సందర్భంగా సాదుల్లా మాట్లాడుతూ ఏప్రిల్ 10 నుండి జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి బాగా చదివి 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, అధ్యాపక బృందం సాదుల్లా టీం సభ్యులు నాగపురి సాయిరాం, అసిఫ్, సాయి, బాలు, శంకర్, వంశీ, లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 05 :**

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంబటి శోభారాణి మాట్లాడుతూ పదవ తరగతి అనేది పాఠశాల జీవితానికి ఒక మైలురాయి లాంటిదని, పదవ తరగతిలో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తుకు బాటలేస్తుందని భవిష్యత్తులో ఏమి చేయాలన్నా ఏ వైపు ప్రయాణం చేయాలన్నా పదవ తరగతి అనేది చాలా ముఖ్యమని విద్యార్థులు ఆచితూచి అడుగులు వేయాలని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు మంచి ఆటపాటలతో అందరినీ అలరించారు. విద్యార్థులు పాఠశాలల్లో గడిపిన తమ భావాల్ని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులు తోడ్పాటును అందించాలి



**జయభేరి, తుర్కపల్లి, మార్చ్ 05 :**

గ్రామాభివృద్ధి కోసం గ్రామస్తులు తోడ్పాటును అందించాలని సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలం సంభవించడంతో గ్రామంలో మంచినీటి సరఫరా మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామ సిబ్బందికి తెలిపారు. వేసవికాలంలో ప్రజలకు ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం అందేలా ఉండాలని సూచించారు. గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నామని ప్రజలంతా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ పార్వతి చిన్న నాయక్, పంచాయితీ కార్యదర్శి రమాదేవి, వార్డు మెంబర్లు నర్సింహులు, మహేష్, నరేష్ నాయక్ గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## గుడివాడను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాస్

**జయభేరి, పరవాడ:**

విశాఖ జిల్లా మింది గ్రామంలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతీయ సమన్వయ కర్త (రీజనల్ కో ఆర్డినటర్) గా నియమితులైన సందర్భంగా గుడివాడ అమర్నాథ్ను పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జివిఎంసి వార్డు అధ్యక్షులు మద్ది శ్రీనివాసరావు, మేంటి మహేష్, పూర్ణానంద శర్మ, రాపర్తి మాధవరావు,గంగ్రెడ్డి మహాలక్ష్మీనాయుడు మరియు వై.సి.పి ముఖ్య నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పదంలో దూసుకుపోతున్న 5 వ వార్డు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీలోని 5 వ వార్డ్ కౌన్సిలర్ శ్రీకన్య సేవ్యా నాయక్ ఆధ్వర్యంలో గాంధీనగర్ సమీప ప్రాంతంలో మురికి కాలువలు, చెత్తను శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించినారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టబడింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఎస్ఐ శంకర్ , జవాన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంజీయా నాయక్ కళ్యాణ లక్ష్మి పథకం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో 16 వ వార్డ్ లో కేతావత్ మంజీయా నాయక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద 10,116 వార్డ్ కౌన్సిలర్ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి మొదటి హామీ మేరకు మంజియా నాయక్ కళ్యాణ లక్ష్మి అనే హామీ అందజేశారు. నక్క భాస్కర్ కూతురి వివాహానికి 16వ వార్డ్ కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్ 10,116 రూ చెక్కును అందజేశారు. వార్డు సభ్యులు మిత్రులు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 10,116 రూపాయలు విరాళం ఇవ్వడం చాలా ఆనందంగా ఉన్నదని వార్డు ప్రజలు మిత్రులు తెలియజేసినారు.

## అభిషేక్ మను సింఘ్వి,వేం నరేందర్ రెడ్డిల నామినేషన్ కార్యక్రమం



**జయభేరి, దేవరకొండ :**

శాసనసభ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వి, వేం నరేందర్ రెడ్డిల నామినేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ రాంసింగ్ నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో MGNREGS నిధుల నుంచి మైనంపల్లి గ్రామంలో మంజూరైన 5 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులను బీచ్యతాండ లో మైనంపల్లి సర్పంచ్ ,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ అధికారులు. పాలకవర్గ సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్, పంచాయతీ రాజ్ డీఈ లింగారెడ్డి, ఏ ఈ.శంకర్,వార్డు సభ్యులు కిషన్,లక్ష్మీ ప్రశాంత్, సంతోష వెంకట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విష వాయువులను విరజిమ్ముతున్న డంపింగ్ భూతం

- గ్రీన్ ట్రిబ్యునల్ కోర్ట్ తీర్పును లెక్క చేయని గత, ప్రస్తుత ప్రభుత్వం
- జవహర్ నగర్ డంపింగ్ భూతాన్ని ఎత్తివేయాలి
- వ్యాధుల బారిన పడుతున్న పరిసర ప్రాంత ప్రజలు
- దుర్గంధపు నీటితో చెరువులు బోర్లు కలుషితం
- చెత్త తరలింపు సరిగ్గా లేనందున పలుమార్లు జిహెచ్ఎంసి రాంకీలకు జరిమానాలు
- ప్రభుత్వాలు మారినా పరిష్కారం జరగడం లేదంటూ బాధితుల మండిపాటు
- డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం లక్షలాదిగా ఉద్యమించేందుకు రూపకల్పనలు



**జయభేరి, జవహర్ నగర్ :**

ప్రజల ప్రాణాలను హరించే పెనుభూతంగా మారిన డంపింగ్ యార్డ్ ను జనవాసాలకు దూరంగా తరలించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు చెత్తను తగ్గించడానికి చెత్త నుండి విద్యుత్తు తయారయ్యే ప్లాంట్లను ఏర్పాటు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో కాలుష్యాన్ని తగ్గించలేకపోవడంతో గత 30 సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతిరోజు సుమారు 8500 టన్నుల నుండి 12,500 టన్నుల చెత్తను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు తరలించడంతో 339 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ డంపింగ్ యార్డ్ లో కుళ్ళిపోతున్న చెత్త నుండి వెలువడే దుర్గంధపు నీరు సమీపంలో ఉన్న చెరువులు బోర్ల నీరు కలుషితం కావడంతో భూగర్భ జలాలు దుర్వాసనతో కూడిన విపరీత విష వాయువుల కాలుష్యంతో చర్మ వ్యాధులు శ్వాసకోశ ఇబ్బందులు క్యాన్సర్ మరియు డెంగ్యూ మలేరియా వంటి రోగాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజల ప్రాణాలను హరించే ఈ డంపింగ్ యార్డ్ ను తక్షణమే జనవాసాల నుండి తరలించాలని లేనియెడల డంపింగ్ యార్డ్ విముక్తి కోసం ఉద్యమ స్ఫూర్తితో లక్షలాదిగా తరలివచ్చి తగిన శాస్తి చేస్తామని పార్టీలకతీతంగా నాయకులు ఉద్యమకారులు విద్యావేత్తలు ప్రజా సంఘాల నాయకులు బాధిత ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### చెత్త తరలింపుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆంక్షలు

ఘన వ్యర్థాల నిర్వహణ సరిగ్గా లేనందున నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పదేపదే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు రాంకి సంస్థలకు జరిమానాలు విధిస్తూ చెత్త తరలింపు పై ఆంక్షలు విధిస్తోంది జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు సంబంధించి గతంలో జారీ చేసిన ఆదేశాలను పూర్తిగా పాటించకపోవడం కారణంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు దాని వ్యర్థాల నిర్వహణ కాంట్రాక్టర్ 2009లో స్థాపించబడిన ప్రభుత్వ సంస్థల కోసం నీరు మరియు మురుగునీటి శుద్ధి ప్లాంట్లు వాటర్ సప్లై ప్రాజెక్టులను డిజైన్ నిర్మాణం మరియు నిర్వహణలో నిమగ్నమై ఉన్న రాంకి ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్ కు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లక్ష రూపాయల జరిమానా విధించిందని బాధితులు వివరిస్తున్నారు నేడు ట్రిబ్యునల్ తన మునుపటి నిషేధాన్ని ఎత్తివేసి ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తాజా వ్యర్థాలను ఆ ప్రదేశానికి తీసుకురావడానికి అనుమతిస్తుంది అయితే వాటిని తిరిగి పొందిన ప్రాంతంలో పని జరిగే వరుస క్రమంలో డంపు చేయబడదని ఈ మార్పు ఆ ప్రదేశాన్ని ఎలా నిర్వహిస్తారనే దానిలో ఒక ప్రధాన మార్పు.

### పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి

339 ఎకరాల జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద పర్యావరణాన్ని ఎలా నిర్వహించాలనే దానిపై వివాదం కేంద్రీకృతమై ఉందని ఇది సంవత్సరాలుగా కాలుష్య కేంద్రంగా ఉందని ఒక ముఖ్యమైన నివేదికను అందించడంలో విఫలమైన తర్వాత నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెత్త ఉత్పన్న ఇంధనంతో సహా కొత్త వ్యర్థాలను ఆ ప్రదేశానికి తీసుకురావడాన్ని నిషేధించడం జరిగిందని స్థానికులు వివరిస్తున్నారు.





### ఆదేశాలను పాటించకపోతే చర్యలు తీసు- కుంటామని హెచ్చరించిన కమిషన్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లో పర్యావరణ మరియు ఆరోగ్య సంక్షోభానికి సంబంధించిన విషయంలో మునుపటి ఆదేశాలను పాటించాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లకు అధికారికంగా జ్ఞాపకం చేయడం జరిగిందని జారీ చేసిన ఆదేశాలను పాటించని యెడల తదుపరి చర్యలు తీసుకుంటామని జాతీయ మానవ హక్కుల కమిషన్ హెచ్చరించిందని పలువురు విన్నవిస్తున్నారు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పర్యావరణానికి సంబంధించిన ప్రాథమిక హక్కును తీవ్రంగా ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ నో యువర్ రైట్స్ సొసైటీ అధ్యక్షుడు శ్రీఖండే ఉమేష్ కుమార్ చేసిన వివరణాత్మక ఫిర్యాదు మేరకు ఈ జోక్యం జరిగిందని పలువురు పెద్దలు మేధావులు చెప్పడం జరుగుతుంది.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలి

గతంలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతగా పలుమార్లు డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు డంపింగ్ యార్డ్ సమస్య ప్రాణ సంకటంగా మారిందని ఈ డంపింగ్ యార్డ్ ను తక్షణమే తొలగించాలని గుంతెత్తి గర్జించి చాటిన మాటలు నేడు నీటి మూటలు అయ్యాయా...? అని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతంలో ఉన్న బాధిత ప్రజలు నిలదీస్తున్నారు గతంలో కొడంగల్ శాసనసభ ఎన్నికల్లో ఓటమిపాలై మల్కాజ్గిరి మెంబర్ అఫ్ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికల బరిలో నిలిచిన రేవంత్ రెడ్డి మాటలు నమ్మి ఆదరించి హక్కున చేర్చుకొని విజయాన్ని కట్టబెట్టి ఎంపీ ని చేసిన మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్న ప్రజల మేలును మరువకుండా కృతజ్ఞత భావంతో నేడు రాష్ట్రా ముఖ్యమంత్రిగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యతో సతమతమవుతూ అనారోగ్యాల బారిన పడుతూ నరకయాతన అనుభవిస్తున్న బాధిత ప్రజల సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేసి డంపింగ్ యార్డ్ ను జనవాసాల నుండి తరలించి డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతంలో నివాసితులై ఉన్న బాధిత ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు మూసీ నది ప్రక్షాళనే ధ్యేయంగా చెరువులు కుంటల సంరక్షనే లక్ష్యంగా భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దీక్షభూని ముందుకు సాగుతున్న తరహాలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ప్రజల ప్రాణాలను హరిస్తు ప్రాణ సంకటంగా మారిన డంపింగ్ పెనుభూతాన్ని జనవాసాల నుండి తరలించే విషయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి డంపింగ్ యార్డ్ ను తరలించి లక్షలాది బాధిత ప్రజలకు అనారోగ్య సమస్యల నుండి విముక్తి కలిగించాలని బాధిత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## మంత్రిని కలిసిన సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొన్యాల బాల్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్/ములుగు, మార్చి 05 :**

రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకట స్వామిని సిద్దిపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొన్యాల బాల్ రెడ్డి కలిశారు. గురువారం మంత్రిని తన కార్యాలయంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో కలిసి బాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రజల సేవకు,ప్రజా సంక్షేమం కోసం పరితపించే వ్యక్తిని జిల్లా ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం గర్వించదగ్గ విషయమని మంత్రి ధీమావ్యక్తం చేశారు. మంత్రిగా జిల్లా సర్పంచులకు ఎల్లవేళలలా అందుబాటులో ఉండి,అండగా ఉంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి భరోసానిచ్చినట్లుగా బాల్ రెడ్డి చెప్పారు.సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మొట్ట మొదటి సారిగా ఇన్చార్జ్ మంత్రిని కలవడం సంతోషంగా ఉందని బాల్ రెడ్డి తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన గజ్వేల్ మాజీ శాసన సభ్యుడు నర్సారెడ్డి,పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలని తెలిపారు.

# మార్చురీలో శవాలను పిక్కు తింటున్న కుక్కలు

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం సింధుచందు నాయక్ మాట్లాడుతూ జడ్చర్ల నియోజవర్గ ప్రజలకు జనసేన పార్టీ విజ్ఞప్తి కోరుతూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించుకున్నారు కానీ ఈ అనిరుద్ రెడ్డికి పక్క రాష్ట్రంలో పక్క దేశంలో ఉన్న నాయకుల గురించి మాట్లాడుతారు తప్ప జడ్చర్ల నియోజకవర్గంలో జడ్చర్లకు అభివృద్ధి చేసుకునే బాటలో సోయి లేకుండా ఉన్నారని తీవ్రంగా ఖండిస్తున్నాను, నిన్న ఏదైతే ప్రభుత్వ ఆసుపత్రిలో నాగశాలకు చెందిన భీమేష్ ప్రమాదవశాత్తులో చెరువులో పడి చనిపోయాడు జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూమ్లో శవాన్ని కుక్కలు పిక్కుతినే దృశ్యం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పరిపాలనలో చూడాల్సి వస్తుందని, ఈ సందర్భంలో జనసేన పార్టీ అనిరుద్ రెడ్డికి నిలదీస్తుంది ఈ దృశ్యం చూసి జడ్చర్ల ప్రజలు సిగ్గుతోటి తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, ఇలాంటి నాయకులకు మేము ఓటు వేసి గెలిపించుకున్నాం. ఇలాంటి నాయకుడా మంచి పరిపాలన చేస్తాడని అనుకోని నమ్మినాం, అంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం ఫ్రిడ్జ్ బెడ్డు ఒక సిబ్బంది కూడా లేకుండా అలాంటి దృశ్యాలు ప్రజలు చూస్తుంటే నీకు పేడతో కొట్టాలా చెప్పుతో కొట్టాలా ప్రజలు వాపోతున్నారు, అనిరుద్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే జడ్చర్ల నియోజవర్గ ప్రభుత్వ ఆసుపత్రి ప్రభుత్వ పాఠశాలలు ప్రజల నిర్ణయం ప్రకారంగా అభివృద్ధి అయ్యేవిధంగా కార్యక్రమాలు పెట్టుకోవాలని జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు కొర్ర సింధుచందు నాయక్ హెచ్చరించారు మరొకసారి నియోజకవర్గ అభివృద్ధి పక్కన పెట్టి పక్క రాష్ట్రాల నాయకుల గురించి మాట్లాడితే తెలంగాణ ప్రజలు జడ్చర్ల ప్రజలు ఊరుకోపోరని హెచ్చరిస్తా ఉన్నాను ఖబర్దార్ అని అన్నారు.

# బీహార్ కొత్త సీఎం ఎవరు..?

**జయభేరి, పాట్నా, మార్చి 5 :**

పదే పదే రాజీనామా చేస్తూ పదిసార్లు బీహార్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రాజకీయ దురంధరుడు నితీష్ కుమార్ మరోసారి బీహార్ సీఎంగా రాజీనామా చేయబోతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. రాజ్యసభకు వెల్లబోతున్నట్టుగా కూడా నితీష్ చెప్పేసారు. రెండు దశాబ్దాలుగా బీహార్ ప్రజలకు సేవచేసే అవకాశం ఇచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞత చెప్తూ, రాబోయె కొత్త ప్రభుత్వానికి తన పూర్తి మద్దతూ, సహకారం వుంటుందని చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందునుంచీ బీహార్ చట్ట సభలో రెండు సభలకూ, పార్లమెంటులో కూడా ఎగువ దిగువ సభలకు ప్రాతినిధ్యం వహించాలని తనకు కోరిక ఉందనీ ఇప్పుడది నెరవేరబోతోందని కూడా చెప్పేశారు. ఇప్పటికే నితీష్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి గా పనిచేసినప్పుడు లోక్సభనుంచే ప్రాతినిధ్యం వహించారు. బీహార్ అసెంబ్లీ, ఎగువ సభ సభ్యుడుగా కూడా ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు అందరి ఆసక్తీ నితీష్ తరువాత బీహార్ కొత్త ముఖ్యమంత్రి ఎవరు అనే. బీహార్ రాజకీయాల్లో నితీష్ తనదైన ముద్రవేశారు. తనకు ముందు లాలూ సీఎంగా వున్న సమయంలో జంగిల్ రాజ్ గా పేరుపడ్డ బీహార్ ను నితీష్ గాడిన పెట్టే ప్రయత్నం చేసారు.

అభివృద్ధి మంత్రంతో నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. బీజేపీ మిత్ర పక్షంగా, ఎన్డీయే భాగస్వామికి మొదట సీఎం గా కొనసాగిన నితీష్. పొత్తు ఏ పార్టీతో వున్నా సీఎం పీఠం మాత్రం తనకే దక్కేలా చూసుకున్నారు. గత రెండు శాసన సభల్లోనూ భిన్న పార్టీలతో పొత్తుతో పోటీచేసిన నితీష్ బలం ఒకసారి ఆర్జేడీకన్నా తక్కువగా వున్నా, ప్రస్తుతం బీజేపీ కన్నా తక్కువగా వున్నా సీఎం పదవి మాత్రం తనదే అనిపించుకున్నారు 243 స్థానాలున్న ప్రస్తుత అసెంబ్లీలో ఎన్డీయే కూటమికి 202 స్థానాలుండగా అందులో మెజారిటీ (89) బీజేపీనే దక్కించుకోగా నితీష్ పార్టీ జేడీయూ 85 స్థానాలే దక్కించుకుంది. ఐనప్పటికీ ఎలాంటి అభ్యంతరం లేకుండా ముఖ్యమంత్రిగా నితీష్ నే అంగీకరించింది బీజేపీ. నితీష్ సీనియారిటీ, పాలనపై ఆయనకున్న పట్టు ఆయనకు కలిసొచ్చాయి. ఇప్పుడు ఎట్టకేలకు నితీష్ రాజ్యసభకు వెల్తుండటతో ఆయనకు కేంద్ర మంత్రి పదవి ఖచ్చితంగా ఇస్తారన్న అంచనాలున్నాయి. మరి బీహార్ కి సీఎంగా ఎవరొస్తారు అనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.




నితీష్ తప్ప ఆయన పార్టీలో మరో నేత పేరు సీఎం పదవికి వినిపించట్లేదు. ఇటీవలే రాజకీయాల్లోకి వచ్చిన నితీష్ కుమారుడు నిషాంత్ కి మంత్రి వర్గంలో చోటివ్వొచ్చన్న చర్చ జరుగుతోంది. బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ శకం ముగుస్తుండగా ఇప్పుడు ఆయన స్థానంలో బీజేపీ నేత బీహార్ సీఎంగా నియమితులయ్యే అవకాశం ఉంది. బీహార్‌లో బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయడం ఇదే మొదటిసారి అవుతుంది. ప్రస్తుత ప్రభుత్వంలో నితీష్ కుమార్ రికార్డు స్థాయిలో పదవసారి ప్రమాణ స్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరి మరియు విజయ్ కుమార్ సిన్హా వరుసగా రెండవసారి ఉప ముఖ్యమంత్రులుగా ఉన్నారు. బీహార్ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్ లేదా బీహార్ మంత్రి దిలీప్ కుమార్ జైస్వాల్ ముఖ్యమంత్రి రేసులో వున్నారు.సామ్రాట్ చౌదరి సీనియర్ బిజెపి నాయకులలో ఒకరు.

ఆయన బీహార్‌లో హోం శాఖ, పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేయడంతో పాటు రెండవసారి ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. నిత్యానంద్ రాయ్, ప్రస్తుతం హోం కేంద్రంలో వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేస్తున్నారు. అంకుముందు బీహార్‌కు బిజెపి అధ్యక్షుడిగా, హాజీపూర్ నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఆయనకు కలిసొచ్చే అవకాశం కనిపిస్తోంది. దిలీప్ కుమార్ జైస్వాల్ మూడుసార్లు శాసనమండలి సభ్యుడుగా అనుబవం తో పాటు రాష్ట్ర బిజెపి చీఫ్‌గా కూడా పనిచేశారు. దిఘా ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా పేరు కూడా వినిపిస్తోంది.ఐతే అనూహ్యంగా కొత్త ముఖాలను తెరపైకి తీసుకువచ్చే సంప్రదాయమున్నబీజేపీలో ఈసారీ ఏమైనా జరగొచ్చనన్న గుసగులూ వినిపిస్తున్నాయి. ప్రస్తుత గుజరాత్, రాజస్తాన్, ఛత్తీస్గడ్ సీఎంల తెరపైకి వచ్చిన ఉదంతాలు ఉదహరణగా కూడా చేప్పుకుంటున్నారు.



## 16 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెడతారా

- **ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి RTISS నేషనల్ ప్రెసిడెంట్ కేతవత్ బాబురామ్ నాయక్ డిమాండ్.**

**జయభేరి, దేవరకొండ :**

హైదరాబాద్ రాష్ట్రంలో విద్యార్థుల పాలిట శాపంగా మారిన ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిల అంశంపై రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (RTISS) వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు కేతవత్ బాబురామ్ నాయక్ తీవ్రంగా స్పందించారు. 16 లక్షల మంది నిరుపేద, దళిత, గిరిజన వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యను నిలిపివేయడం ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన ధ్వజమెత్తారు.

**అంధకారంలో 16 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్నారు. గత రెండు మూడేళ్లుగా పేరుకుపోయిన బకాయిల వల్ల విద్యార్థులు కాలేజీ ఫీజులు చెల్లించలేక, పరీక్షలు రాయలేక మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, ఒక తరాన్ని విద్యాహీనులుగా మార్చే కుట్ర.

**నిలిచిపోయిన సర్టిఫికెట్లు - కోల్పోతున్న ఉద్యోగ అవకాశాలు**

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెనక్కి ఇవ్వడం లేదు. దీనివల్ల చదువు పూర్తయిన విద్యార్థులు ఉద్యోగ ఇంటర్వ్యూలకు వెళ్లలేక, ఉన్నత చదువులకు దరఖాస్తు చేసుకోలేక అగమ్యగోచర స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే కాలేజీలతో మాట్లాడి విద్యార్థుల సర్టిఫికెట్లు విడుదల చేయించాలి.

**రైట్ టు ఎడ్యుకేషన్ స్ఫూర్తికి విరుద్ధం**

రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును కాలరాయడం దుర్మార్గం. స్కాలర్‌షిప్ నిధులు ఇతర పథకాలకు మళ్లించడం వల్ల హాస్టళ్లలో మెస్ బిల్లులు పెండింగ్‌లో పడి విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. నిధుల మళ్లింపుపై శ్వేత పత్రం విడుదల చేయాలని బాబురామ్ నాయక్ డిమాండ్ చేశారు.

**ప్రభుత్వానికి RTISS డిమాండ్లు తక్షణ నిధుల విడుదల**


పెండింగ్‌లో ఉన్న సుమారు 5 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఒకే విడతలో విడుదల చేయాలి. డైట్ ,మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను పెంచి, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలి. ప్రత్యేక విభాగం స్కాలర్‌షిప్ పంపిణీలో జాప్యం జరగకుండా ఒక ప్రత్యేక పర్యవేక్షణ విభాగం (Monitoring Cell) ఏర్పాటు చేయాలి. న్యాయ పోరాటం: ప్రభుత్వం స్పందించని పక్షంలో, RTI చట్టం ద్వారా నిధుల మళ్లింపు వివరాలను బయటపెట్టి, విద్యార్థుల తరపున న్యాయ పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఒక విద్యార్థి చదువు ఆగిపోవడం అంటే ఒక కుటుంబం పేదరికంలోకి వెళ్లడమే. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు విడుదల చేయాలి, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతాం, అని కేతవత్ బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు.

# పరవాడ లంకెలపాలెం బ్రిడ్జి రహదారి మరమ్మత్తులు

- **ట్రాఫిక్‌లో తాత్కాలిక మార్పులు**

**జయభేరి, పరవాడ:**

లంకెలపాలెం జంక్షన్ సమీపంలోని లంకెలపాలెం బ్రిడ్జి వద్ద రహదారి దెబ్బతిని గోతులు పడిన కారణంగా, ఆర్ & బి శాఖ ఆధ్వర్యంలో రహదారి మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుంది. ఈ మరమ్మత్తు పనుల సందర్భంగా ట్రాఫిక్‌లో తాత్కాలిక మార్పులు అమలు చేయబడుతున్నాయి అని పోలీస్ శాఖ తెలియజేసింది. ఈ సందర్భంగా మార్చి 06 శుక్రవారం నుండి మార్చి 08 ఆదివారం వరకు ఈ మరమ్మత్తు పనులు జరుగుతాయిని లంకెలపాలెం నుండి పరవాడ వైపు వెళ్లే రహదారిలో ట్రాఫిక్‌కు కొంతమేర పరిమితులు ఉంటాయని ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు లంకెలపాలెం నుండి వచ్చే కొంతమేర వాహనాలను పరవాడ నుండి లంకెలపాలెం వైపు వచ్చే రహదారిలోకి మళ్లిస్తారని ఒకే వైపు రహదారిపై రెండు వైపులా ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ బ్రిడ్జి కింద వరకు పరవాడ వైపు పంపించడం జరుగుతుందని అన్నారు.



ఫార్మా కంపెనీ బస్సుల ప్రయాణ మార్గం యథావిధిగా అదే మార్గంలో ప్రయాణిస్తాయ అలాగే లంకెలపాలెం మీదుగా అచ్యుతాపురం వైపు వెళ్లే, తిరిగి వచ్చే ఫార్మా కంపెనీ బస్సులు కూర్మన్నపాలెం నుంచి స్టీల్ ప్లాంట్ మీదగా పరవాడ మార్గంలోకి వెళ్లి, అదే మార్గంలో తిరిగి ప్రయాణించాలని అన్నారు.వాహనాదారులు అందరూ పై ట్రాఫిక్ మార్పులను గమనించి జాగ్రత్తగా ప్రయాణిస్తూ సహకరించాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు తెలియజేసారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఉప్పల్ MLA బండారి లక్ష్మ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి**

**జయభేరి, ఉప్పల్ :**

మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా నెహ్రూ నగర్ లో స్నేహ మహిళా మండలి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళా మానులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, స్వయం సాధన ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి. కుటుంబం నుండి దేశ స్థాయి వరకు మహిళల నాయకత్వం అవసరం.ఆత్మవిశ్వాసం, సంకల్పం ఉంటే మహిళలు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలాధారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గొర్ల మధన జగన్, రాములమ్మ, సంతోష , సుజాత, మాజీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, హమాలీ శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, స్థానిక నాయకులు నగరం బాబు, IOB బ్యాంకు మేనేజర్, కుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో 16వ వార్డు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ 16 వ వార్డు కౌన్సిలర్ కేతవత్ రూప్ల నాయక్ వెంకటేశ్వర థియేటర్ ప్రక్క సందులో పబ్లిక్ రావడానికి పోవడానికి ఇబ్బందిగా ఉంటే కౌన్సిలర్ మున్సిపాలిటీ సిబ్బందితో మొత్తం శుభ్రం చేపించినాడు వార్డు ప్రజలు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలియజేసినారు. కౌన్సిలర్ రూప్ల నాయక్ మాట్లాడుతూ వార్డులో ఏ సమస్యలున్న నా దృష్టికి తీసుకురండి అధికారులకు చెప్పి నేను స్వయంగా దశలవారీగా సమస్యలు తొలగిస్తానని వార్డు ప్రజలకు తెలియజేసినారు.

# వైద్య సేవల్లో సరికొత్త సాంకేతిక విప్లవం

- **సి.హెచ్. మల్లారెడ్డి చేతుల మీదుగా "వన్ హెల్త్ అంబులెన్స్" ప్రారంభం**

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలో అత్యవసర వైద్య సేవల వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఒక కీలక అడుగు పడింది. సి.హెచ్. మల్లారెడ్డి మల్లారెడ్డి విశ్వవిద్య పిట్ ఆవరణలో "వన్ హెల్త్ అంబులెన్స్" సేవలను అధికారికంగా ప్రారంభించారు. వృత్తిపరమైన నిర్వహణ, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించబడిన ఈ అంబులెన్స్ సర్వీస్, ప్రమాద సమయాల్లో స్పందించే సమయాన్ని తగ్గించి, ఆసుపత్రికి చేరకముందే రోగికి నాణ్యమైన అత్యవసర చికిత్స అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. కోటికి పైగా జనాభా, 500కు పైగా ఆసుపత్రులు ఉన్న హైదరాబాద్‌లో ప్రస్తుతం ప్రతి 37,000 మందికి ఒక అంబులెన్స్ మాత్రమే అందుబాటులో ఉంది. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో అంబులెన్స్ రావడానికి 40 నుండి 50 నిమిషాల సమయం పడుతోంది. ఈ అంతరాన్ని పూరించడానికి, వేగవంతమైన, నమ్మకమైన సేవలను అందించడానికి "వన్ హెల్త్ అంబులెన్స్" ముందుకు వచ్చింది. అత్యవసర బుకింగ్ నంబర్ విడుదల ప్రజలకు తక్షణమే అందుబాటులో ఉండేలా ప్రత్యేక అత్యవసర నంబర్‌ను 9734 108 108 విడుదల చేశారు.

హైదరాబాద్ అంతటా అంబులెన్స్ సేవల కోసం పౌరులు నేరుగా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చు. స్మార్ట్ హబ్ డిప్లాయ్‌మెంట్ మోడల్: కీలక ప్రాంతాల్లో అంబులెన్స్‌లను ఉంచడం ద్వారా సాధారణం కంటే 3-4 రెట్లు వేగంగా స్పందించే సౌలభ్యం.




**BLS & ALS అంబులెన్స్‌లు**

**బేసిక్ లైఫ్ సపోర్ట్ (BLS):** రోగుల బదిలీ, సాధారణ అత్యవసర పరిస్థితుల కోసం.

**అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (ALS):** క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన పారామెడిక్స్‌తో కూడిన సేవలు.

**5G సాంకేతికత:** అంబులెన్స్‌లో లైవ్ ఫీడ్, రోగి యొక్క కీలక ఆరోగ్య సంకేతాలను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించే సదుపాయం.

**త్వరలో యాప్ ఆధారిత బుకింగ్, లైవ్ ట్రాకింగ్:** SOS బటన్, లైవ్ ట్రాకింగ్ సౌకర్యంతో కూడిన మొబైల్ అప్లికేషన్ త్వరలో అందుబాటులోకి రానుంది. మల్కాజ్‌గిరి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, బాచుపల్లి, మణికొండ, షామీర్‌పేట, KPHB, సికింద్రాబాద్, ECIL, మియాపూర్, పంజాగుట్ట వంటి ప్రధాన నివాస, పారిశ్రామిక ప్రాంతాలలో ఈ అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటాయి.

ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ భద్రా రెడ్డి మాట్లాడుతూ.. "అత్యవసర వైద్య సేవ అనేది వేగం, ఖచ్చితత్వం, అంకితభావంతో కూడిన బాధ్యత. సమాజానికి నమ్మకమైన, సకాలంలో అత్యవసర మద్దతు అందించేలా వన్ హెల్త్ అంబులెన్స్‌ను రూపొందించాం." అని ఆయన తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ.. "అత్యవసర సమయంలో మొదటి కొన్ని నిమిషాలు చాలా కీలకం. మా శిక్షణ పొందిన బృందాలు, లైవ్ ట్రాకింగ్, సాంకేతిక వ్యవస్థలతో సహాయం కోరిన క్షణం నుండే వృత్తి పరమైన సంరక్షణను అందిస్తాము.

మల్లారెడ్డి మాట్లాడుతూ, ఈ చొరవ హైదరాబాద్ వైద్య మౌలిక సదుపాయాలను ఆధునీకరించడంలో మరియు ప్రజలకు అంబులెన్స్ సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఒక ప్రగతిశీల అడుగు అని కొనియాడారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ కు సహకారం అందిస్తా

- **మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి**



**జయభేరి, ఉప్పల్, మార్చి 5 :**

ఉప్పల్ ప్రెస్ క్లబ్ కు తన వంతు సహకారం అందజేస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (TUWJ) మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గడ్డమీది బాలరాజు, దొంతుల వెంకట్రాంరెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని గురువారం నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలిశారు. ఈ మేరకు రెండవసారి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మీడియా అకాడమీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువా తో సత్కరించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు వి.తిరుపతి రెడ్డి, కార్యదర్శి జి.శివాజీలు కలిసి సీఎం రేవంత్ రెడ్డి , ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కూడిన మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందజేస్తామన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు..ఈ కార్యక్రమం లో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పారెల్లి సాగర్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రావు, నరోత్తం రెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్, జాయింట్ సెక్రటరీ దాస రాజు, ఓ.రమేష్ పాల్గొన్నారు.

# అప్పట్లో కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్..



ఇండస్ట్రీలో ఆమె ఓ తోపు హీరోయిన్.. తన అందంతో ఎంతో మంది కుర్రాళ్లను కట్టిపడేసింది ఆ ముద్దుగుమ్మ. అంతే కాదు టాలీవుడ్ ను ఒకానొక సమయంలో ఏలింది ఆమె.. దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. కెరీర్‌లో ఎన్నో హైట్స్ చూసింది. కానీ ఊహించని విధంగా సినిమాలకు దూరం అయ్యింది. అంతే కాదు వ్యక్తిగతంగాను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. మొదట ఓ వ్యక్తిగా ఘాడంగా ప్రేమించింది. ఆతర్వాత అది కాస్త బ్రేకప్ అయ్యింది. దాంతో డిప్రషన్ లోకి వెళ్ళింది. కోలుకొని తిరిగి సినిమాల్లో రాణించాలనుకుంది. కానీ కుదరలేదు. ఆతర్వాత మరోసారి ప్రేమలో పడింది. కట్ చేస్తే పెళ్ళికి ముందే తల్లయింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఆమె అందానికి ఫిదా కానీ కుర్రాడు ఉండదు. ఆమె ఎవరంటే.. ఒకప్పుడు తన వయ్యారంతో కుర్రాళ్ళలు కిర్రెక్కిలా చేసిన ఆ బ్యూటీ ఎవరో కాదు.. గోవా ముద్దుగుమ్మ ఇలియానా . తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత తమిళం, హిందీలో వరుస అవకాశాలను సొంతం చేసుకుంది. 2006లో ‘దేవదాసు’ సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఇలియానా దశాబ్ద కాలంగా వెనుదిరిగి చూసుకోలేదు. మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, ప్రభాస్, రవితేజ వంటి తెలుగు స్టార్లతో ఇలియానా స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే ఇలియానా తనకు బాగా డిమాండ్ ఉన్న సమయంలో హఠాత్తుగా తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి తప్పుకుంది. కట్ చేస్తే బాలీవుడ్ లో సినిమాలు చేసింది. కానీ అక్కడ సక్సెస్ కాలేదు. ఆతర్వాత ఓ ఫోటో గ్రాఫర్ తో ప్రేమలో పడింది. కొంతకాలం రిలేషన్ తర్వాత ఈ ఇద్దరూ విడిపోయారు. ఆ తర్వాత డిప్రషన్ లోకి వెళ్ళింది. అదే సమయంలో ఊహించని విధంగా బరువు పెరిగింది. ఆతర్వాత కోలుకొని తిరిగి సినిమాలు చేయాలనుకుంది. కానీ వర్కౌట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు తిరిగి సన్నజాజిలా మారింది. ఫ్రెష్ గా మరోసారి ప్రేమలో పడింది. ఈసారి పెళ్లి కాకుండానే తల్లయింది. ఇటీవలే రెండో బిడ్డకు కూడా జన్మనిచ్చింది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఫ్యామిలీతో గడిపేస్తుంది ఇలియానా.



# పవర్ తుఫాన్ ముందే వస్తోంది..

థియేటర్లలో పవర్ తుఫాన్ కాస్త ముందుగానే రానుంది. సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న పవన్‌కల్యాణ్ ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ సినిమా అనుకున్న దానికంటే ముందుగానే.. అంటే, ఈ నెల 19వ తేదీనే విడుదల కానున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ గురువారం మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. వరుసగా లాంగ్ వీకెండ్లు, దాదాపు రెండు వారాలపాటు ఉండే సెలవల్ని దృష్టిలో పెట్టుకొని నిర్మాతలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే.. ఈ చిత్రం పాటలను దేవిశ్రీప్రసాద్ స్వరపరచగా, నేపథ్యసంగీతాన్ని ఎస్.తమన్ అందించడం విశేషం. ఆలస్యాన్ని నివారించేందుకు, పనులన్నీ సజావుగా సాగేందుకు, పరస్పర చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయం ఇదని, సినిమా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నామని మేకర్స్ తెలిపారు. ‘గబ్బర్‌సింగ్’ తర్వాత దర్శకుడు హరీశ్‌శంకర్, పవన్‌కల్యాణ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. పవర్‌స్టార్ ఫ్యాన్స్‌కు విందుభోజనం లాంటి సినిమా ఇదని, ‘ఉస్తాద్ భగత్‌సింగ్’గా పవన్‌కల్యాణ్‌లోని కొత్తకోణాన్ని చూస్తారని మేకర్స్ చెబుతున్నారు. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలుగా నటించిన ఈ చిత్రానికి కథనం: కె.దశరథ్, రమేశ్‌రెడ్డి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, నిర్మాణం: మైత్రీ మూవీమేకర్స్.

# ‘NBK111’లో విలన్‌గా?



‘మిరాయి’లో విలన్‌గా నటించి మిరాకిల్ సక్సెస్‌ని అందుకున్నారు మంచు మనోజ్. ఆ సినిమా విజయంలో మనోజ్ పాత్ర కీలకం అని చెప్పడంలో సందేహించాల్సిన పనిలేదు. ‘మిరాయి’ విజయం తర్వాత ఆఫర్లు పోటెత్తినా, ఆచీతూచీ సినిమాలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు మనోజ్. ఈ నేపథ్యంలో ఓ అద్భుతమైన అవకాశం ఆయన తలపు తట్టిందనేది ఫిల్మ్‌నగర్ టాక్. ‘NBK111’(వర్కింగ్ టైటిల్)లో కీలకమైన పాత్ర కోసం దర్శకుడు మలినేని గోపీచంద్ ఇటీవలే మంచు మనోజ్‌ని కలిశారట. బాలకృష్ణ సినిమాలో ప్రత్యేక పాత్ర అనగానే మారు మాట్లాడకుండా అగ్రిమెంట్‌పై సంతకం చేశారట మంచు మనోజ్. ముంబయ్ అండర్‌వరల్డ్ మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆయన ప్రధాన విలన్‌గా నటిస్తున్నట్టు కూడా వార్తలొస్తున్నాయి. బాలకృష్ణ సినిమాలో మెయిన్ విలన్‌గా చేసే అవకాశం రావడమంటే నిజంగా అది జాక్‌పాటే. గతంలో మనోజ్ హీరోగా నటించిన ‘ఊ కొడతారా ఉలిక్కి పడతారా’ చిత్రంలో బాలకృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో నటించిన విషయం తెలిసిందే.

# విజయ్–రష్మిక దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు..



ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన స్టార్ జంట విజయ్ దేవరకొండ - రష్మిక మందన్నలకు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తాజాగా ఆయన స్వయంగా విజయ్ దేవరకొండ నివాసానికి వెళ్లి నూతన వధూవరులను కలుసుకుని ఆశీర్వదించారు. ఈ విషయాన్ని విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకున్నారు. సీఎంతో కలిసి దిగిన ఫోటోలను షేర్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. విజయ్ దేవరకొండ తన పోస్టులో, “గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మా ఇంటికి వచ్చి మమ్మల్ని ఆశీర్వదించడం హృదయాన్ని కదిలించింది. ఆయన ఎల్లప్పుడూ చూపే ప్రేమ, ఆప్యాయతకు మా కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. ఈ పోస్టుతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి దిగిన ఫోటోలను కూడా షేర్ చేశారు. ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి కూడా సోషల్ మీడియాలో స్పందించారు. “ఇటీవల వివాహ బంధంతో ఒక్కటైన సినీ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక దంపతులను ఈ రోజు వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశాను” అని ఆయన ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా విజయ్ దేవరకొండ - రష్మిక మందన్నల వివాహ రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. అయితే ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండటంతో వేడుకకు హాజరు కాలేక పోయారు. అయితే ఆయన సతీమణి గీతా రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నలు కలిసి నటించిన గీత గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందారు. ఈ చిత్రాల తర్వాత వీరిద్దరి మధ్య ప్రేమ ఏర్పడినట్లు గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతూ వచ్చింది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ జంట వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ నిర్వహించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఇదిలా ఉండగా పెళ్లికి ముందు విజయ్ దేవరకొండ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తన వివాహానికి ఆహ్వానించారు. అనంతరం పెళ్లి తర్వాత రష్మిక కూడా సీఎం నివాసానికి వెళ్లి రిసెప్షన్‌కు ఆహ్వానించినట్లు సమాచారం. ఆ సమయంలో కొత్త పెళ్లికూతురు రష్మికను రేవంత్ రెడ్డి దంపతులు సాదరంగా ఆహ్వానించి తెలుగు సంప్రదాయం ప్రకారం కొత్త బట్టలు ఇచ్చి ఆశీర్వదించారు. ఇక ఇప్పుడు విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లి ఈ కొత్త జంటను రేవంత్ రెడ్డి ఆశీర్వదించడం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.



# అందం వెనుక ‘వీగన్’ రహస్యం ఇదే!

ఇంత పెద్ద నటి అయినప్పటికీ, శ్రద్ధా కపూర్ ఆహారం చాలా సాదాసీదాగా ఉంటుంది. ఆమెకు మన భారతీయ సాంప్రదాయ వంటకాలైన పప్పు, అన్నం, కూరలు అంటే చాలా ఇష్టం. విశేషమేమిటంటే, ఆమెకు చపాతీలు తినడం అస్సలు నచ్చదు. అప్పుడప్పుడు వెరైటీ కోసం కాంటినెంటల్ లేదా ఏషియన్ వంటకాలను రుచి చూస్తుంటారు. వేయించిన పదార్థాలు, చిప్స్, కూల్ డ్రింక్స్‌కు ఆమె సాధ్యమైనంత వరకు దూరంగా ఉంటారు. ఒకవేళ ఆకలిగా అనిపిస్తే డ్రై ఫ్రూట్స్ ను స్నాక్స్ లా తీసుకుంటారు. శ్రద్ధా కపూర్ అందం వెనుక ఉన్న మరో పెద్ద సీక్రెట్ ఆమె ‘డిన్నర్’ టైమింగ్స్. సాయంత్రం 6:30 నుండి 7:30 గంటల లోపే ఆమె తన రాత్రి భోజనాన్ని ముగించేస్తారు. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, మంచి నిద్ర పడుతుందని ఆమె చెబుతారు. అలాగే సాయంత్రం 6 గంటల లోపే వర్కవుట్లు పూర్తి చేయడం ఆమె దినచర్యలో భాగం. క్రమశిక్షణతో కూడిన ఈ అలవాట్లే ఆమెను 39 ఏళ్ల వయసులో కూడా ఎంతో ఉత్సాహంగా, యవ్వనంగా ఉంచుతున్నాయి. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే అద్భుతమైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని శ్రద్ధా నిరూపిస్తోంది. అయితే ఇటువంటి పెద్ద మార్పులు చేసే ముందు నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**